INTERNATIONAL INDIAN SCHOOL, DAMMAM

TELUGU SUMMATIVE TEST -1 JUNE -2013

B M S

**CLASS-VIII** **Marks: 90**

**Time: 3 hours**

**<u>INSTRUCTIONS:</u>**

**1. Read the paper thoroughly before answering the questions.**

**2. Re-check the paper before submitting.**

**3. Write all answers in answer sheet.**

I. ఈ క్రింది వానిలో ఏవైన ఐదు పదాలకు అర్థములు వ్రాయుము. 1x5=5

1. కుంభము = 2. దిక్కు = 3. అప్రియము = 4. నగరము =

5. సత్ప్రవర్తన = 6. జాబు = 7. లవణము = 8. దండాలు =

II. ఈ క్రింది వానిలో ఏవైన ఐదు పదములను సొంత వాక్యములలో ఉపయోగించుము. 1x5=5

1. అనుమానం 2. జయజయ నాదాలు 3. కోరికలు 4. మూటలు మోయడం

5. అంతంతమాత్రం 6. చైతన్యం 7. పరిస్థితి దిగజారడం 8. హితం

III. ఈ క్రింది వానిలో ఏవైన నాలుగు పదములకు పర్యావాచ పదములు వ్రాయుము. 1x4=4

1. మహి 2. నీరము 3. మాట 4. పాలు 5. కొండ 6. ఉప్పు

IV. ఈ క్రింది వానిలో ఏవైన నాలుగు పదములకు వ్యతిరేకపదములు వ్రాయుము. 1x4=4

1. అనామకం X 2. సుమతి X 3. గుణం X

4. ప్రధానం X 5. ఉపాయం X 6. కార్యం X

V. ఈ క్రింది వానిలో ఏవైన నాలుగు పదములు విడదీసి వ్రాయుము. 1x4=4

1. మనిషన్న 2. అనగనగ 3. నాలుగైదు

4. విశ్వదాభిరామ 5. ఏమంటివి 6. నాలుగాకులు

VI. ఈ క్రింది వానిలో ఏవైన నాలుగు పదములు కలిపి వ్రాయుము. 1x4=4

1. మనసు+ఐన 2. అది+ఏట్లా 3. నాలుగు+ ఐదు

4. మరి+ఎలా 5. అతడు+ఎక్కడ 6. ఇది+అంతా

VII. ఈ క్రింది వానిలో ఏవైన నాలుగు పదములకు విగ్రహవాక్యములు వ్రాయుము. 1x4=4

1. సుమతి 2. ఇద్దరుబాలలు 3. బంగారుపంటలు

4. రెయ్యాపగలు 5. పరహితము 6. ప్రజలభావాలు

VIII. ఈ క్రింది మాటలను అర్థాలను జతపరచండి. 1x5 = 5

1. నామవాచకం ఎ) చదివాను

2. సర్వనామం బి) కాని

3. విశేషణం సి) ఆమె

4. క్రియ డి) ఎర్రని

5. అవ్యయం ఎఫ్) హైదరాబాదు

IX. సరైన అర్థాన్ని గుర్తించి వ్రాయండి. 1x5 = 5

1) జుంటీగలు

ఎ) జోరిగలు బి) కందిరీగలు సి) తేనెటీగలు డి) గుడ్డీగలు

2) పర్వతం

ఎ)బండ బి)కొండ సి) గుట్ట డి)పుట్ట

3)అలుగు

ఎ) బల్లెం బి)ముల్లు సి) ఇల్లు డి)బాణం

4)జగడం

ఎ)అగడ్త బి)పొగడ్త సి)పోట్లాట డి)రోడ్డు

5)తనువు

ఎ)శరీరం బి)ఆహారం సి)అరువు డి)బరువు

X. ఈ క్రింది వాక్యంలో పరుషాలను గీత గీసి గుర్తించి వ్రాయండి. ½x5 = 2½

కష్టపడి చదివితే ఫలితం ఉంటుంది.

XI. ఈ క్రింది మాటల్లో సరళాలతో మొదలయిన మాటల్ని గుర్తించి వ్రాయండి. ½x5 = 2½

బలం, గగనము, జలజం, దర్బారు, తళుకు, కాలు, డబ్బు

XII. ఈ క్రింది వాక్యాలలోని జంట పదములను గుర్తించి వ్రాయండి. 1x5 = 5

1. నా మిత్రురాలు ఎప్పుడూ కలకల నవ్వుతుంది.

2. గుండె దడదడ కొట్టుకుంటుంది

3. నా మిత్రుడు కుక్కను చూసి చకచక పరుగెత్తాడు.

4.చెట్టునుండి పుష్పాలు జలజల రాలాయి.

5. ప్రజలు ఎండాకాలం నీళ్ళు దొరక్క కటకట పడ్డారు.

XIII. ఈ క్రింది అక్షరాలలోని పరుషాలను,సరళాలను, ఉభయాక్షరాలను గుర్తించి వ్రాయండి. ½x6=3

గ, క,ం , ట, డ, ః, చ, ప, ద, బ ,ఁ, త,

XIV. ఈ క్రింది సామాన్య వాక్యాలను కలిపి వ్రాయండి. 1x5=5

1.శికాంత్ అన్నం తిన్నాడు. శ్రీకాంత్ బడికి వెళ్ళాడు.

2.రాణి సినిమాకి వెళ్ళింది.వాణి సినిమాకి వెళ్ళింది.

3.ద్వేషం తొలగాలి.రోషం తొలగాలి.

4.రైలు వచ్చింది.చుట్టాలు రాలేదు.

5.అతడు నటుడు.అతడు రచయిత.

XV. క్రింది పద్యమును చదివండి.ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి. 1x5=5

అ.వె. కుండ కుంభమన్న కొండ పర్వత మన్న
నుప్పు లవణ మన్న నొకటి కాదె
భాష లిట్టె వేరు పరతత్త్వ మొక్కటి
విశ్వదాభిరామ! వినుర వేమ!

1.కుంభం అంటే ఏమిటి?

2.కొండకు పర్యాయపదం రాయండి.

3.ఉప్పును సంస్కృతంలో ఏమటారు?

4.భాషలు వేరైనా దైవం ఒకటే అనే అర్థం వచ్చే పద్యపాదం రాయండి.

5.ఈ పద్య రచయిత ఎవరు?

XVI. ఈక్రింది ప్రశ్నలకు ఒక వాక్యములో సమాధానము వ్రాయుము. 1x6=6

1.సుమతీ శతకం రచయిత ఎవరు?

2.విజయం సాధించడానికి మూలం ఏది?

3.జారినగుండె రచయిత ఎవరు?

4. తెలుగు భాషలోని అక్షరాలను ఎన్ని విధాలుగా విభజించారు?

5.ఉత్తరం ఎవరికి వ్రాయమన్నారు?

6. మ్రోగిన గంటలు రచయిత ఎవరు?

XVII.ఈక్రింది వానిలో ఏవైన ఐదు ప్రశ్నలకు రెండు లేక మూడు వాక్యములలోసమాధానమువ్రాయుము. 3x5=15

1.ఇంట్లో తమ వాళ్ళేవరు లేకుండా ఉంటే ముసలి తల్లిదండ్రుల బాధ ఎలా ఉంటుంది?

2. గుడిగంటలు ఎందుకు మ్రోగాయి?

3. ప్రజలు గ్రామం వదిలి ఎందుకు పేళ్లారు?

4.జంధ్యాల పాపయ్యశాస్త్రి గురించి వ్రాయండి.

5.ఇతరులను బాధ పెట్టెలా మాట్లాడగూడదు కదా! ఎందుకు?

6.అవ్వను ఎవరు కాపాడారు? ఎలా?

7.మధ్యాహ్నమయ్యేటప్పటికి కాకులు కూడా కనబడవని ఎందుకన్నాడు?

XVIII. ఈ క్రింది గద్యాంశమును చదివి దాని క్రింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానము వ్రాయుము.

ఒక రోజు రెండు కోతులు ఎక్కడినుంచో ఒక రొట్టెను తెచ్చుకున్నాయి.వాటికి ఆకలి వేయడంతో సమంగా పంచుకొని తినాలి అనుకొన్నాయి.అనుకున్న ప్రకారం రోట్టెను రెండు భాగాలు చేసాయి.కాని అందులో ఒకభాగం కొంచెం పెద్దదిగాను,రెండవ భాగం కొంచెం చిన్నదిగాను విరిగాయి.దానితో పెద్దముక్క నాకంటే నాకని రెండు కోతులు గొడవపడటము మొదలు పెట్టాయి. ఇంతలో ఈగోడవను దూరం నుంచి చూస్తున్న ఒక పిల్లి అక్కడికి వచ్చి మీరు ఎందుకు గోడవ పడుతున్నారు అని అడిగింది.దానికి బదులుగా రెండు కోతులు తమ సమస్య చెప్పాయి.ఓస్ ఇంతేనా నేను మీ సమస్య తీరుస్తాను అని చెప్పింది.

1.కోతులు ఏమి తెచ్చుకున్నాయి? 1x1=1

2.కోతులు ఎందుకు గొడవపడ్డాయి? 2x1=2

3.ఈ గొడవని ఎవరుచూస్తున్నారు? 1x1=1

4.పిల్లి అక్కడికి వచ్చి ఏమని అడిగింది? 1x1=1

5.పిల్లి కోతులతో ఎమి చెప్పింది? 1x1=1

IISD SUB: TELUGU VIII SA-1 JUNE 2013

GOOD LUCK